# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శనివారం 23 డిసెంబర్ 2023


## మానసిక ధృఢత్వానికి క్రీడలు అవసరం

### కర్నూలు రేంజ్ డిఐజీ వెంకటేశ్వర్లు

**బద్వేలు, డిసెంబరు 22 ప్రభాతవార్త**

మానసిక ధృఢత్వానికి క్రీడలు అవసర మని కర్నూలు రేంజ్ డిఐజీ వెంకటేశ్వర్లు తెలపారు. బాకరాపేట 11వ బెటాలియన్‌లో శుక్రవారం సో ర్ట్స్ మీట్ ముగింపు వేడుకలు అట్టహాసంగా ముగిసాయి. ఈసందర్భంగా డిఐజీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రీడలలో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు లభిస్తా యనా ్న రు. సమిష్ట కృషితోనే స్పోర్ట్స్ మీట్ వేడుకలు విజయవంతంగా ముగిసాయన్నారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యంగా ఉండాలని విధి నిర్వహణలో కష్టపడి శ్రమించి అనారోగ్యాన్ని తరిమివేయాలని పిలుపునిచ్చారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బెటాలి యన్ కమాండెంట్ శ్రీనివాస రావు, అదనపు కమాండెంట్ ప్రభుకుమార్ అడిషనల్ కమాండెంట్ కేశవరెడ్డి, వెంకటరెడ్డి, జయప్రసాద్, డిఎస్పీ ప్రసాద్, బెటాలియన్ యూనిట్ వైద్యాధికారి దివ్యవాణి ఆర్ఐలు , ఆర్ ఎస్ఐ లు, ఏఆర్ ఎస్ఐలు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## మాదక ద్రవ్యాల నిర్మూలనలో వైద్య విద్యా శాఖల అధికారుల పాత్ర కీలకం

### జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

**రాయచోటి,డిసెంబర్22, ప్రభాత వార్త :**



మాదక ద్రవ్యాల నిర్మూలనలో వైద్య విద్య శాఖల అధికారుల పాత్ర కీలకమని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు పోలీ సు, అటవీ, విద్య, వైద్య శాఖల అధికారులతో ఆయన నార్కోటిక్స్ కోఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పాఠశాలలు కళాశాలల అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్న లేదా కొంటున్న వాటిని సాగు చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకుంటు న్నామని వివరించారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం 14500, 7382296118 అనే టోల్ ఫ్రీ నెంబర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం వైద్య శాఖ అధికారులు మాట్లాడుతూ మదనపల్లె ఆసు పత్రి నందు మాదకద్రవ్యాల నిర్మూలనకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లుగా తెలిపారు. మదన పల్లెలో ముగ్గురు 20 సంవత్సరాలలోపు విధ్యార్థులు మాదకద్రవ్యాల వాడకంను గుర్తించామని వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారికి కౌన్సిలింగ్ ఇప్పిస్తున్నట్లుగా తెలిపారు. సమావేశంలో ఆర్డీఓ రామక్రిష్ణా రెడ్డి , అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పల్లెలు వద్దు..పట్టణాలే ముద్దు...!

## లక్షలు కొట్టు ఆర్డర్ పట్టు..? ...బాయ్ చెప్పి బయలుదేరుతున్న బోధకులు..?





**రాజంపేట,డిసెంబర్ 22,ప్రభాతవార్త**

పల్లెల పాఠశాలకు, బదిలీల గుది బంద పడినట్లయింది. పల్లెలో పని చేసే టీచర్లు, పల్లెలోద్దు, పట్టాణాలే ముద్దు అనే విధంగా వున్నట్లు తెలుస్తోంది. దీంతో లక్షలుకొట్టి,ఆర్డలు పట్టినట్లు తెలుస్తోంది. సాధారణంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారిని వయసు మీదపడిన వారో, ఒక్క మాటలో చెప్పాలంటే మెడికల్ గ్రౌండ్‌లో ఉన్న వారికి ప్రభుత్వం,ఇలాంటి బదిలీలు చేయడం సహజం,అయితే ఈ దఫాబదిలీల వ్యవహారం బిన్నంగా జరుగుతున్నట్లు తెలుస్తోంది.దీంతో పల్లెలో పనిచేసే టీచర్లు పట్టణాలలో పనిచేయడానికి మక్కువ చూపుతున్నట్లు తెలుస్తోంది. దీని కోసం లక్షలు ఖర్చు పెట్టేందుకు కూడా వెనకాడటం లేదన్నట్లు తెలుస్తోంది.ఈ బదిలీల లో అధిక శాతం యువకులు ఉన్నట్లే తెలుస్తోంది.ఇప్పటికే రాష్ట్రం లోని జిలల్లా లలోని,పాఠశాల లలో మరింత టీచర్ల కొరత బాగానే కొన్ని చోట్ల ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వచ్చిన ప్రభుత్వ బదిలీ లతో,పాఠశాల లలో మరింత టీచర్ల కొరత బాగానే ఏర్పడే అవకాశం ఉంటుందనే తెలుస్తోంది.దీంతో రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యతు కల్పించి దేశ విదేశాల్లో ఎ.పి.ని ముందంజలో ఉంచి ప్రతి మారు మూలపల్లెకు విద్యను వ్యాపింజేసి, ప్రతి పెద కుటుంబంలో ఉన్న అన్ని రకాలపిల్లలకు విద్యను అందించే విధంగా ప్రతి ఏటా దాదాపు 15వేల రూపాయలు తల్లుల ఖాతాలో వేసి వారని, బడికి పంపే అవకాశం కల్పించారు. తీనితో పాటు కాళ్ళకు బూట్లు, మొదలుకొని పుస్తకాలు,యునిఫాంతో పాటు, గోరు ముద్దవంటి మధ్యహ్నాం, పూట భోజనం పెట్టి ప్రతి విద్యార్థికి కంప్యూటర్ విద్యను అందించేందుకు ట్యాబులు కూడా అందజేసి కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యకు తోడ్పాటు నిచ్చి,రాష్ట్రం నిర్లక్ష రాశ్యతను రూపుమాపేందుకు ధృడ సంకల్పంతో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రతి పిల్ల వానికి పాఠశాలల పట్ల, చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా, పిల్లలకు అన్ని వసతులు, చదువు పరికరాలను అందజేసి,నాడు,నేడు కొత్త పథ కాన్ని ప్రవేశపెట్టి, ఒక్కొక్క పాఠశాలకు లక్షల రూపాయలు ఖర్చు చేసి ప్రతి పల్లె లోని పాఠశాలను అన్ని వసతులతో అందంగా నిర్మించి ఏర్పాటు చేయడం జరిగింది. అయితే అన్ని వసతులు, కల్పించిన తర్వాత, పల్లెలో పనిచేసే టీచర్లు పట్టణాల వైపు మొగ్గు చూపి బదిలీల పై వెళుతున్నట్లు తెలుస్తోంది.వీటిని న్యాయ బద్ధంగా ఆపి కొరత ఉన్నపాఠశాలకు,టీచర్లును నియమించకపోతే చదువుకు తూట్లు పడి ఆశయం నీరు గారి పోయి పల్లెలో ఉన్న పేద పిల్లలకు చదువు దూరమై పాఠశాలలు కొన్ని మూతపడనున్నాయనే అనుమానం టీచర్లలో ఉన్నట్లు తెలుస్తోంది.

## సీఎం వైఎస్ జగన్

# మూడు రోజుల పాటు కడప జిల్లా పర్యటన



**కడప డిసెంబర్ 22, ప్రభాతవార్త**

నేటి నుంచి మూడు రోజులపాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కడప జిల్లాలో పర్యట నించున్నారు. కడప నగరం, పులివెందుల నియోజకవర్గం లోని సింహాద్రిపురం మండలంలో పలు ప్రారంభోత్సవాలు చేయన్నారు. నేటి ఉదయం 9:15కు సీఎం తాడేపల్లిలోని తన నివాసం నుంచి 9:35కు గన్నవరం ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారు. 9.45 గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి హెలికాప్టర్లో కడప ఎయిర్పోర్టుకు 10.35 చేరుకుం టారు. అక్కడి నుంచి బద్వేల్ నియోజకవర్గంలోని గోపవరం వెళతారు. ఉదయం 11 గంటలకు లోకల్ నాయకులతో మాట్లాడుతారు. మీడియా డెన్సిటీ ఫైబర్ ప్లాంట్‌లో కంట్రోల్ రూమ్‌లో మిషన్‌ను ప్రారంభిస్తారు. అనంతరం ప్లాంట్ ను ప్రారంభిస్తారు. తర్వాత కంపెనీ ఉద్యోగులతో ముచ్చటిస్తారు. మధ్యాహ్నం 12.25 గోపవరం నుంచి హెలికాప్టర్లో కడప రిమ్స్ కు 12.45 కు చేరుకుంటారు. అక్కడ డాక్టర్ వైయస్సార్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మెంటల్ హాస్పిటల్, క్యాన్సర్ హాస్పిటల్, ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ లను ప్రారంభిస్తారు. అనంతరం వైయస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ప్లైడ్ లైట్స్ ను ప్రారంభిస్తారు. దివ్యాంగులకు త్రిచక్ర వాహనాలను పంపించేస్తారు. కలెక్టర్ కార్యాలయంలో రీ మోడలింగ్ చేసిన భవనాన్ని ప్రారంభిస్తారు. అక్కడి నుంచి ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ఉన్న అంబేద్కర్ కూడలి, వై జంక్షన్, కోటిరెడ్డి కూడలి లను ప్రారంభిస్తారు. అక్కడే ఏర్పాటు చేసిన గాంధీజీ దండీప్సత్యాగ్రహ స్టాచ్యుని కూడా ప్రారం భిస్తారు. అనంతరం సెవెన్ రోడ్స్ కూడలిని ప్రారంభించి అక్కడి నుంచి మునిసిపల్ మైదానంలో ఇంటర్నేషనల్ హాకీ కోర్టును కూడా ప్రారంభించ బోతున్నారు. సాయంత్రం 4.35కు తిరిగి కడప ఎయిర్పోర్ట్ కు రోడ్డు మార్గం గుండా చేరుకుంటారు. హెలికాప్టర్లు 5.15 గంటలకు ఇడుపులపాయ ఎస్టేట్ కు చేరుకుని రాత్రి అక్కడే బస చేస్తారు. 24 తేదీ ఉదయం 8 గం లకు తన తండ్రి వైయస్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఘాటుకు చేరుకుని అక్కడ నివాళులర్పిస్తారు. అక్కడనుండి నేరుగా హెలికాప్టర్‌లో సింహాద్రిపురం చేరుకుంటారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టునున్నారు. రోడ్డు విస్తరణ, వైయస్సార్ పార్క్, తాహసిల్దార్ కార్యక్రమము, పోలీస్ స్టేషన్, ఎంపిడిఓ కార్యాలయల ప్రారంభిస్తారు. తిరిగి నాలుగు గంటలకు ఇడుపులపాయ ఎస్టేట్ కు చేరుకుని అక్కడే సాయంత్రం పులివెందుల నియోజకవర్గం నాయకులతో ముచ్చటిస్తారు. రాత్రికి అక్కడే బస చేస్తారు. 25వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు పులివెందులలోని సీఎస్ఐ చర్చికి వెళ్లి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. ఉదయం 11:30 కు పులివెందుల నుంచి నేరుగా కడప ఎయిర్పోర్ట్ కు చేరుకొని, అక్కడి నుంచి మధ్యాహ్నం 12.50 కు బయలుదేరి 1.గంటకు గన్నవరం ఎయిర్పోర్ట్ చేరుకుంటారు. 1.20 గం.టకు సీఎం తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

## సమగ్ర శిక్షలో పని చేస్తున్న ఉద్యోగులను

# విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలి

### మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి





**రాయచోటి,డిసెంబర్22, ప్రభాత వార్త :**

సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన సమగ్రశిక్ష లో కాంట్రాక్ట్ మరియు అవుట్ సోర్సింగ్ జెఏసీ ఎంప్లాయిస్ ఆద్వర్యంలో కలెక్టరేట్ ఆవరణంలో నిర్వహిస్తున్న నివరదిక సమ్మెలో బాగంగా ఆయన పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధ్యాశాఖ పరిధిలో పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా వ్యవహరిస్తుందని తెలిపారు. పిఆర్‌సి అమలు చేయకుండా నెలల తరబడి వేతనాలు విడుదల చేయకుండా కార్మికుల పొట్ట కొడుతుందని ఆవేధన వ్యక్తం చేశారు. ఎన్నికల కంటే ముందు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని సమాన పనికి సమాన వేతన అమలు చేస్తామని ప్రకటించి వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఈ సందర్భంగా న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుక్కే విశ్వనాధ నాయక్ తెలిపారు. వీరి సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే ఎన్నికల్లో కార్మిక లోకం గట్టిగా గుణపాటం చెబుతుందని హెచ్చరించారు,

# ఆదర్శవంతంగా జగన్ పాలన

- 28న రాయచోటిలో జరిగే బీసీ సాధికారిక బస్‌యాత్రను జయప్రదం చేయండి
- గాలివీడులో జరిగిన వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



**గాలివీడు, డిసెంబర్ 22(ప్రభాతవార్త):**

ఆదర్శంగా జగన్ పాలన కొనసాగుతోందని వైఎస్ఆర్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గాలివీడులో జరిగిన మండల వైకాపా కార్యకర్తలు, నాయకుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జగన్ పాలనలో అర్హతే ఆధారంగా ప్రతి ఇంటికీ సంక్షేమ లబ్ధి జరిగిందన్నారు. బడుగు, బలహీనవర్గాల రాజకీయ సాధికారతే లక్ష్యంగా సీఎం జగన్ పాలన కొనసాగుతోందన్నారు. వార్డు స్థాయి నుండి రాజ్యసభ దాకా 70 శాతం పదవులు బడుగు, బలహీనవర్గాల సాధికారత, అభివృద్ధిని యాత్రల ద్వారా వైకాపా వివరిస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధికి సంకేతంగా, విజయవంతంగా సామాజిక సాదికార బస్సు యాత్రలు జరుగుచున్నాయన్నారు. సా ్వతంత్ర్యం వచ్చిన తరువాత సీఎంగా జగన్ అధికారం చేపట్టి నాలుగన్నరేళ్ల పాలనా కాలంలో బడుగు, బలహీనవర్గాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి వారి సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. బీసీలు ఉన్నత పదవులకు సుప్రీంకోర్టు జడ్జి పదవికి పనికి రారని అప్పట్లో చంద్రబాబు కేంద్రానికి లేఖ రాశారని, దళితుల్లో ఎవరు పుట్టాలని కోరుకుంటారని, నాయీబ్రాహ్మణుల తో కత్తిరిస్తానని చంద్రబాబు మాట్లాడి బీసీ, ఎస్సీల మనోభావాలను దెబ్బతీశారని ఆయన గుర్తు చేశారు. అర్హతే ఆధారంగా జగన్ పాలనలో సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. రూ.2.50 లక్షల కోట్ల నిధులను ప్రజలకు నేరుగా సంక్షేమ ఫలాలను ఇప్పటి వరకు అందించారని, ఇందులో 70 శాతం బడుగు, బలమీన, మైనార్టీ వర్గాలు లబ్ధిపొందారన్నారు. ఈ నెల 28న రాయచోటిలో జరగనున్న బీసీ సాధికారిక బస్సు యాత్రను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని శ్రీకాంత్‌రెడ్డి కోరారు. నాలుగన్నరేళ్ల జగన్ పాలనలో గాలివీడు మండలంలోని వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.300 కోట్ల నిధులను డీబీటీ ద్వారా లబ్ధి పొందడం జరిగిందన్నారు. అర్హతే ఆధారంగా పెన్షన్లు, పక్కాగృహాలు, అమ్మ ఒడి, చేయూత, తదితర ఎన్నో పథకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగన్నరేళ్ల పాలనలో ఆరు వేల వ్యవసాయ విద్యుత్ సర్వీసులను అందించామని అదే ఐదేళ్ల టీడీపీ పాలనలో 1800 మాత్రమే వ్యవసాయ విద్యుత్ సర్వీసులను అందించారన్నారు. టీడీపీ హయాంలో నియోజకవర్గ పరిధిలో 28 వేల పెన్షన్లు పంపిణీ అయ్యేవని, ఇపుడు 44 వేలు పెన్షన్లు పంపిణీ అవుచున్నాయన్నారు. జనవరి 1 నుంచి రూ.3 వేలు పెన్షన్ అందుతుందన్నారు. ఈ కర్యాక్రమంలో మండల కన్వీనర్ యదుభూషణ్‌రెడ్డి, ఎస్‌కే ఖాదర్‌మొహిద్దీన్, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌ఛైర్మన్ ఆవుల నాగభూషణ్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు వేదమూర్తిరెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, సర్పంచ్ లక్ష్మీదేవమ్మ,జిల్లా బీసీ సెల్ కార్యదర్శి పరశురామ్, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నాప్ కేసులో

# దస్తగిరి ఇంటికి నోటీసులు అంటించిన పోలీసులు

### - దస్తగిరి భార్య పేరు మీద క్రైం నంబరు, తేదీలు లేని నోటీసులు జారీ



**పులివెందుల, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో నిందితుడిగా ఉన్న షేక్ దస్తగిరి భార్య షబానా పేరు మీద శుక్రవారం కిడ్నాప్ కేసులో పులివెందుల పోలీసులు దస్తగిరి ఇంటి వద్ద తేదీలు లేని, క్రైం నంబరు లేని నోటీసులు అంటించారు. ఇందులో విచారణకు హాజరు కావాల్సిన సమయం కానీ, ఫలానా తేదీలోపు అని కానీ నోటీసులో లేకపోవడం గమనార్హం. షబాన వ్యక్తిగత పని మీద బయట ఊరికి వెళ్లిన సమయంలో పోలీసులు దస్తగిరి ఇంటికి నోటీసులు అంటించారు. పక్కింటి వారి ద్వారా విషయం తెలుసుకుని ఇంటి వద్దకు వచ్చి నోటీసులు చూసుకున్నట్లు ఆమె తెలిపారు. దస్తగిరికి అదే వీధిలో నివసించే గూగూడువల్లి, కళావతిలు కొడుకును డబ్బులు ఇవ్వాలని కిడ్నాప్ చేశారని అర్బన్ పోలీసుస్టేషన్‌లో దస్తగిరిపైన, అతని భార్యపైన దాదాపు మూడు నెలల క్రితం ఫిర్యాదు చేయడంతో అప్పుడు పోలీసు అధికారులు కేసు నమోదు చేశారు. దస్తగిరి ఇప్పటికే వేరే కేసులో కడప సబ్‌జైలులో ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి దస్తగిరి భార్యను విచారణ కోసం హాజరు కావాలని, ఆమె ఇంటిలో లేనందున 41/ఎ, 41/బి సీఆర్పీసీ కింద ఎస్సై హుసేన్ పేరు మీద జారీ చేసిన నోటీసులు ఇంటికి అంటించారు. అయితే ఇందులో క్రైం నంబరు కానీ, నోటీసులు జారీ చేసిన తేదీ కానీ లేకుండా నోటీసు ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది.

## నా భర్త బెయిల్ కోసం పోరాడుతున్నాడనే అరెస్టుకు పన్నాగం

### - దస్తగిరి భార్య షబానా



బాకరాపురం వీధిలో ఉన్న మా ఇంటికి పోలీసులు ఒక పన్నాగం ప్రకారమే నోటీసులు అంటించారని మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కేసులో అప్రూవర్ గా మారిన షేక్ దస్తగిరి భార్య షబానా అన్నారు. శుక్రవారం ఆమె తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మా వీధిలో ఉన్న గూగూడు వల్లి, కళావతిల కొడుకు మా భర్త వద్ద డబ్బులు తీసుకున్నారని, అప్పు ఇచ్చిన డబ్బులు అడిగితే పోలీసుస్టేషన్‌లో వైఎస్ఆర్‌సీపీ నాయకులు ఒత్తిడి తెచ్చి అర్బన్ సీఐ, ఎస్సైలతో మా మీద తప్పుడు కేసులు పెట్టించారని, కేసు పెట్టిన వారిని లక్షలు ఇచ్చి పులివెందులలో ఖాళీ చేయించింది వాస్తవం కాదా అని ఆమె ఆరోపించారు. నా భర్త దస్తగిరి వేరే కేసులో సబ్‌జైలులో ఉన్నారని, బెయిల్ తెచ్చుకోవడానికి నేను కష్టపడుతోంటే నన్ను కూడా జైలుకు పంపితే బెయిల్ తీసుకునేందుకు పోరాడే వాళ్లే లేకుండా చేయాలని నన్ను అరెస్టు చేసి జైలుకు పంపాలని వైఎస్ఆర్‌సీపీ నాయకులు పన్నాగం పన్ని పోలీసుల చేత తేదీలు లేని నోటీసులు మా ఇంటికి అంటించారన్నారు. మా మీద కక్ష సాధింపు చర్యలో బాగమే ఈ నోటీసులు జారీ చేయడం అన్నారు. కేసులో ఒకసారి కూడా విచారణ కు పిలవకుండా తప్పు అంతా మాదే అని నోటీసులో పేర్కొనడం పోలీసుల ఆంత ర్యం ఏమిటో అర్థం చేసుకోవచ్చున్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా పోరాడుతాం అని ఆమె అన్నారు.

# మార్గదర్శకాలపై ఎన్నికల కమిషన్ దృష్టి..!?

- 31లోగా బదిలీలు.. పోస్టింగులపై వివరాలకు ఆదేశాలు..
- ఎన్నికల నిర్వహణకు మొదటి అడుగు వేసిన ఇసి

**అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త**

రానున్న ఏడాదిలో పదవీకాలం పూర్తికానున్న ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఒడిశా, సికి ్కం, ఆరుణాచల్‌ప్రదేశ్‌లలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన మార్గదర్శకాలపై ఎన్నికల కమీషన్ దృష్టి కేంద్రీకరించినట్టు సమాచారం. ఇందుకు సంబంధించి ఎన్నికల నేపథ్యంలో అధికారుల బదిలీలు, పోస్టింగులపై ముందుగా ఎన్నికల కమీషన్ దృష్టి సారించింది. ఈ నెల 31లోగా అధికారుల బదిలీలు, పోస్టింగులకు సంబంధించి వివరాలు అందించాలను కూడా ఆదేశాలు జారీ చేసినట్టు తెలియ వచ్చ ింది. ఎన్నికలతో సంబంధం ఉన్న వారు సొంత జిల్లాలో ఉండరాదన్నది కూడా ఈ మార్గదర్శకాల్లో ఎన్నికల కమీషన్ సూచించినట్టు తెలియవచ్చింది. దీర్ఘకాలంగా ఒకే చోట ఉన్నవారు ఎన్నికల విధుల్లో ఉండకూడదన్నది ఎన్నికల కమీషన్ సూచనల్లో తెలియజేసినట్టు సమాచారం. మూడేళ్లుగా ఒకే జిల్లాలో ఉన్నవారిని కొనసాగించకూడదని, ఇందుకు సంబంధించి 2024 జూన్ ఆఖరుకు మూడేళ్లుగా నిర్ణయించినట్టు ఆదేశాల్లో స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. మొదటి విడతలో అధికారుల బదిలీలు, పోస్ట ింగులపై మాత్రమే మార్గదర్శకాలు రూపొ ం దించిన ఎన్నికల కమీషన్ త్వరలో పూర్తిస్థాయిలో మార్గదర్శకాలను ఆయా రాష్ట్రాల సిఇసిలకు, సిఎస్‌లకు తెలపనుందని కూడా తెలుసో ్తంది. ఫిబ్రవరి మాసం రెండోవారం లోపు ఎన్నికలకు నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఎన్నికల కమీషన్ ఇచ్చే ఆదేశాలు, మార్గదర్శకాలు రాజకీయంగా, అధికారికంగా ప్రాధాన్యత ఏర్పడనుంది.


**కాంక్రీట్ ఫెయిర్-2023లో కెఎస్ఆర్ఎం విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన** ...2లో

**అంగన్వాడీల కన్నీటి వరదలో వైకాపా ప్రభుత్వం కొట్టుకు పోతుంది - తులసిరెడ్డి** ...2లో

## సమగ్ర శిక్షణ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**పోరుమామిళ్ల, డిసెంబరు 22 ప్రభాతవార్త**



పాఠశాలలకు, విద్యాశాఖ అధికారులకు మధ్య వారధిగా ఉండి విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్క రించాలని ఎస్టీఈయూ జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఎస్టీయూ భవన్‌లోనిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్‌ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్షలో పని చేస్తున్న ఉద్యోగుల సమ్మెకు ఎస్టీయూ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని తెలి పారు. చాలీ చాలని వేతనాలతో పనిచేస్తె తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, సీఆర్‌టీలు, ఎస్‌ఓలు, సీఆర్పీలు, మెసెం జర్ల ను ప్రభుత్వం ఆదుకోవాల్సి న అవసరం ఉందన్నారు. మండలాలలో వివిధ పోస్టులు ఖాళీ గా ఉన్నందున వారి విధులను ఉన్నవారే విధులు నిర్వహిం చాల్సి ఉంద న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమగ్ర ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూ లంగా సపందించి వారితో చర్చలు జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీ నర్ చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కుళా యప్ప, ఆరాయణెడ్డి, గుర్రయ్య, పుల్లారెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ జిల్లా యూత్ కార్యవర్గ కమిటి సభ్యుని ఎన్నిక

**బ్రహ్మంగారిమఠం , డిసెంబరు 22 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని ఆవుల దస్తగిరి వైఎస్సాం "సీపీ జిల్లా యూత్ కార్యవర్గ కమిటి సభ్యులుగా శుక్రవారం ఎన్నికయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తనను కార్యవర్గంలో సభ్యునిగా ఎన్ను కున్నందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి, ఎంపీ అవినాష్‌రెడ్డికి శాసనసభ్యులు రఘురామిరెడ్డికి జడ్పీ టీసీ రామగోవిందరెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డికి వైఎస్సా రసీపీ మండల అధ్యక్షులు రత్నకుమార్ యాదవ్‌కు రా ష్ట్ర వైసీపీ యూత్ అద్యక్షులు బైరెడ్డి సిద్దా రెడ్డికి, జిల్లా యూత్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివద్దికి కృషిచేస్తామని యూత్‌ను ఒకతాటిపై తీసుకు వచ్చి పార్టీ కార్యక్రమాలకు దోహదపడపడతానని రాబోయే ఎన్నికలలో మళ్లి ముఖ్య మంత్రిగా జగన్‌ను గెలుపునకు తనవంతు కషిఛేస్తానన్నారు.

## సరస్వతి ఇంగ్లీషు మీడియంలో సైన్స్ సంబరాలు

**బద్వేలు, డిసెంబరు 22 ప్రభాతవార్త**

జనవిజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో 2023 చెకు ముకి సైన్స్ సంబరాలను శ్రీ కన్యకా పరమేశ్వరి బాలుర ఉన్నత పాఠశాల లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గోపవరం మండలంలోని 8,9,10వ తరగతి విద్యార్థులకు సంబంధించి పరీక్షలను నిర్వహించగా ఇందులో సరస్వతి ఇంగ్లీషు మీడి యం పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు కార్తీక్, భార్గవ కుమార్, 9వ తరగతి విద్యార్థులు లక్ష్మి నరసింహ, తదిత విద్యార్థులు విజేతలు గా నలవగా వీరిని ప్రిన్సిపల్ సుబ్రమణ్యం యాదవ్ అభినందించి బహుమతులు , మెమెంటోలను అందజేశారు. అనంతరం విద్యార్థులకు సమాజ స్థితిగతులను వివరించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సురేబాబు, కరీంబాష, ప్రతాప్, శివరాం, మున్నా, మౌనిక పాల్గొన్నారు.

## టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తన పేరును ప్రతిపాదించాలి

**కడప వైద్యవిభాగం, డిసెంబరు 22, ప్రభాతవార్త**



రైల్వేకోడూరు నియోజకవర్గం తెదేపా తరుపున జరగబోవు సాధా రణ సార్వత్రిక ఎమ్మెల్యే ఎన్నికలలో తన పేరును ప్రతిపాదించాలని రాష్ట్ర తెదేపా కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ చెంగల్ రాయుడును న్యాయవాది గద్దె చంద్ర శేఖర్ రావు కోరారు. శుక్ర వారం అన్న మయ్య జిల్లాలోని రాజంపేట పట్టణం లోని చెంగల రాయుడు నివాసంలో న్యాయ వాది చంద్రశేఖరరావు మాట్లాడుతూ తాను రైల్వే కోడూరు నియోజక వర్గం టీడీపీ అభ్యర్థిగా పోటీ చేయదలుచుకున్నానని తమరు అధిష్ఠానం వద్ద తనకు టికెట్ ఇవ్వడానికి తన పేరును ప్రతిపాదించాలని కోరారు.

## ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను.. ఆశీర్వదించండి

### – సంఘ సేవకులు సలావుద్దీన్

**కడప వైద్యవిభాగం, డిసెంబరు 22, ప్రభాతవార్త**

కడప నగరంలోని చిలకలబావి వద్ద ఉన్న బుర్హానుద్దీన్ మసీదు దగ్గర ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సయ్యద్ సలావుద్దీన్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాని తమను ఆశీర్వదించి గెలిపించాలని వారు కోరారు.

## సత్తా చాటడమే బాలాజీ విద్యార్థుల లక్ష్యం

### – డైరెక్టర్ రవీంద్రారెడ్డి

**జమ్మలమడుగు, డిసెంబరు 22, ప్రభాతవార్త**

పరీక్షలు ఏవైనా అందులో సత్తా చాటడమే తమ విద్యార్థుల లక్ష్యమని బాలాజీ హైస్కూలు డైరె క్టర్ బైరెడ్డి రవీంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక బాలాజీ హైస్కూలులో చెకుముకి టాలెంట్ టెస్టులో మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయస్థానాల్లో నిలిచిన విద్యార్థులకు మెడల్‌తో పాటు మెమెంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జేవీవీ వారు నిర్వ హించే చెకుముకి మాట్లాడుతూ జేవీవీ వారు నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్ ను విద్యార్థులలో ఆలోచనను రేకెత్తించేలా ఉంటుందన్నారు. విద్యార్థులకు సైన్స్ పై విజ్ఞానాన్ని పెంపొందించడం మూఢనమ్మకాలకు తిలోదకాలు పట్టేలా ప్రశ్న పత్రం ఉంటుందన్నారు. మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధిం చడం తమ విద్యార్థులకు మాత్రమే సాధ్యమన్నారు. ప్రథమ స్థానం నిలిచిన అమృత, తన్మయి, ప్రియదర్శిని విద్యార్థులు మళ్లీ జిల్లా స్థాయిలో పాల్గొంటార న్నారు. అనంతరం ద్వితీయ స్థానంలో ఉన్న జ్యోతి స్వరూప, నిహారిక, వాణిశ్రీ లకు బహుమతులు ప్రదానం చేశారు. చివరగా జేవీవీ వారిని అభినందించి గణిత శాస్త్ర దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులు మహబూబ్‌బాషా, సైన్స్ ఉపాధ్యాయులు భరత్‌కుమార్, హృషికేశవ ఆచారి, ఖాసీం, ప్రసాద్ ఇతర ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పేరుతో ప్రజలకు ఇక్కట్లు

### – బీజేవైఎం నేతలు బొమ్మన విజయ్, పవన్

**కడప కార్పొరేషన్, డిసెంబరు 22, ప్రభాతవార్త**



గత నాలుగున్నర సంవత్స రా లుగా ఏమాత్రం పట్టించు కోకుండా కేవలం ఎన్నికలకు మూడు నెలలు ముందు అభివృద్ధి పేరుతో హడా వుడి చేస్తున్నారని బీజేవైఎం రాష్ట్ర నాయకులు పవన్ కుమార్, బీజేవై ఎం కడప జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్‌లు రాష్ట్ర ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. శుక్రవారం కడప నగరంలోని బీజేపీ కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ కడప నగరం అస్తవ్య స్తంగా తయారైందన్నారు. అధికారులు పట్టించుకోలేదన్నారు. ఒకేసారి అన్ని సర్కిళ్లలో అభివృద్ధి పనులను చేయడం కారణంగా నగర వాసలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారన్నారు. హడావుడిగా నాణ్యత లేని పనులు చేపట్టారని ధ్వజమెత్తారు. అప్సరా సర్కిల్, కృష్ణా సర్కిల్ దగ్గర మసీదు వద్ద టచ్ కూడా చేయలేదన్నారు. కృష్ణా సర్కిల్ తొలుత 100 అడుగులన్నారు. తరువాత 80 నుంచి మళ్లీ 60 అడుగులకు కుదించారని ఆరోపించారు. దీన్ని మేము ఖండిస్తు న్నామన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు సురేంద్ర, ఓబులయ్య, ప్రవీణ్, నాయుడు, మహేష్, వినోద్‌రెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్‌ను విజయవంతం చేయాలి

**కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 22, ప్రభాతవార్త**



రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్ సంబంధించిన సన్నా హక సమావేశం సంబం ధిత కమిటీల కన్వీనర్లు మరియు సభ్యులతో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాల యం కడపలో నిర్వహిం చారు. ప్రతి కమిటీ కన్వీ నరు మెంబర్లు ఆ కమిటీకి సంబంధించిన వారికి అప్పగించిన బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తూ ఎవరికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా జరగడానికి రావాల్సి న కార్యాచరణ ప్రణాళికను వారే రూపొందించు కోవా లన్నారు. కార్యక్రమంలో కడప ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్‌రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మహేశ్వర్‌రెడ్డి, ఎంఈవోలు నారాయణ, వెంకటరామిరెడ్డి, చిట్టి బాబు, వెంకట సుబ్బయ్య, గంగిరెడ్డి, కమిటీ కన్వీనర్లు, సభ్యులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందికి సాంకేతిక శిక్షణ తరగతులు

**కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 22, ప్రభాతవార్త**

జిల్లాలోని గ్రామీణ సచివా లయంలో పనిచేస్తున్న సచివాల యం సిబ్బందికి సాంకేతిక నైపుణ్యం పై శిక్షణ తరగతులు నిర్వహిస్తు న్నారు. దీనిలో భాగంగా రెండో బ్యాచ్ సంబంధించి నాలుగు రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్మిత్ రోడ్డులో ఉన్న నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్‌లో ప్రారంభించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ సిబ్బందికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మీద సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నైపుణ్యత చాలా అవసరమని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ వార్డు సచివాలయ అడ్మిని స్ట్రేషన్ ఆఫీసర్ రామకృష్ణ నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇంతి యాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు

**దువ్వూరు, డిసెంబరు 22, ప్రభాతవార్త**



పాత దువ్వూరులో వెలసిన శ్రీకోదండ రామ దేవస్థానంలో శని వారం వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఛైర్మన్ సుబ్బయ్య తెలిపారు. వైకుంఠ ఏకా దశి సందర్భంగా శనివారం తెల్ల వారు జామునుంచి భక్తులు దర్శిం చు కునేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. వైకుంఠ ద్వార దర్శనం ద్వారా శ్రీసీతా రామ లక్ష్మణులను సందర్శించుకోవాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు తీర్థ ప్రసా దాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## 27న మండల సమావేశం

**దువ్వూరు, డిసెంబరు 22, ప్రభాతవార్త**

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సభాభవనంలో ఈనెల 27వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తు న్నట్లు ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ జయ చంద్రారెడ్డి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు హాజరుకావాలన్నారు. సమావేశంలో మంచినీటి సమస్య, వివిధ రకాల అభివృద్ధి పనులు, వ్యవసాయం, రెవెన్యూ అంశాలపై చర్చ జరగు తుందన్నారు. సమావేశానికి సభ్యులు మాత్రమే హాజరుకావాలని ఇతరు లను అనుమతించరన్నారు.

## హైకోర్టు ఆదేశాలను ధిక్కరించిన అధికారులు

**రాయచోటి రూరల్, డిసెంబరు 22, ప్రభాతవార్త**



సుండుపల్లె మండలం బుర్రం దిన్నెపల్లెకు చెందిన భూమరపు జయరాం అనే వ్యక్తి సంబంధిత రెవెన్యూ అధికారులు, గ్రామ పంచా యతీ అధికారులను తప్పుదోవ పట్టించి ఏకంగా సర్వే నంబును తప్పుడు సర్వే నంబరుగా సృష్టించి తన పబ్బం గడుపుకోవడానికి ఏకంగా దొంక పొరంబోకునే ఆక్రమించుకునే ప్రయత్నంలో గ్రామస్థులు న్యాయస్థానం ముందు అసలు విషయాలు నివేదించగా జయరాం కోర్టునే తప్పుదోవ పట్టించాడని అక్షింతలు వేశారు. సదరు వ్యక్తి తనకు అనుకూలంగా హైకోర్టు ఉత్తర్వులు తీసుకొని రాగా దానిని అమలు చేయడానికి రెవెన్యూ, పోలీసులు, గ్రామ పంచాయతీ అధికారులు అతి ఉత్సాహం చూపిం చారు. తిరిగి అదే గ్రామానికి చెందిన రామాంజులు వాస్తవాలను హైకోర్టుకు విన్న విం చారు. దీంతో 2వ పర్యాయం ఆర్డరు పొందిన జయరాం న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించారని గుర్తించి ఆయనను హెచ్చరిస్తూ అధికారులు కూడా తప్పు చేయడంతో వారిపై సైతం హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఆక్రమణలు అడ్డుగా ఉన్నవని సర్వే చేసి తీయమని 2021 నుంచి రెవెన్యూ అధికారులకు అర్జీలు పెట్టుకున్నారు. కానీ జయరాం, లోకల్ నాయకులు కలిసి సర్వే అధికారు లను ప్రలోభ పెట్టి తప్పుడు సర్వే రిపోర్టులు ఇచ్చారు.

## సమగ్ర శిక్షలో ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలి

### – సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు బుక్కే విశ్వనాథ్ నాయక్ డిమాండ్

**రాయచోటి రూరల్, డిసెంబరు 22, ప్రభాతవార్త**

సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఔర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో అన్న మయ్య కలెక్టరేట్ ఆవరణలో నిర్వహిస్తున్న నిరవదిక సమ్మెలో భారత కమ్యూ నిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర సమితి సభ్యులు బుక్కే విశ్వనాథ నాయక్ శుక్రవారం సంఘీభావం తెలిపారు. విద్యాశాఖ పరిధిలో పననిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తోందని పీఆర్సీ అమలు చేయకుండా నెలలు తరబడి వేతనాలు విడు దల చేయకుండా కార్మికుల పొట్ట కొడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు జగన్ ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. పెంచిన ధరలు తగ్గిం చాలని డిమాండ్ చేశారు. మరణించిన ఉద్యోగ కుటుంబాలను ఆదుకోవాలని కారుణ్య నియామకాలు చేపట్టాలని మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవులు మంజూరు చేయాలని ప్రతి నెలా 1వ తేదీకి వేతనాలు చెల్లించి సంవత్సరానికి సరిపడా బడ్జెట్ ఒకే సారి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించకపోతే రాష్ట్ర ప్రభుత్వానికి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కార్మిక లోకం గట్టిగా గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## అంతర్జాతీయ మార్కెట్‌లో పెరిగిన బెరైటీస్ పౌడర్

**ఓబులవారిపల్లె, డిసెంబరు 22, ప్రభాతవార్త**



ప్రపంచ మార్కెట్‌లో మంగం పేట ముగ్గురాయి పౌడర్ కు మంచి డిమాండ్ పెరగడంతో పాటు మార్కెట్‌లో పౌడర్ విలువ అమాం తంగా పెరిగి పౌడర్‌కు ఆశించిన ధర పలకడంతో ముగ్గు రాయి వ్యాపారుల మోములో ఆనందం చిగురించిందనే చెప్ప వచ్చు. ముగ్గురాయి ఏ గ్రేడ్ ఖనిజం మార్కెట్‌లో ఏపీఎండీసీ సంస్థ ద్వారా రూ.8200 ధర ఉండగా ప్రపంచ మార్కెట్‌లో ముగ్గురాయి పౌడర్‌కు రూ.95 00 చొప్పున గిరాకీ ఉందని చెప్పవచ్చు. అయితే ఏ బి గ్రేడ్ కలయికతో ముగ్గు రాయి పౌదరు మార్కెట్‌కు తరలించే క్రమంలో ముగ్గురాయి పిండి వ్యాపారం చేసే వారికి అధిక లాభాలు రావడంతో పాటు ఏపీఎం డీసీ సంస్థ ముగ్గురాయి సబ్సిడీ పంపిణీ చేయడంతో కొంత వరకు లాభం చేకూరి నట్లే తెలుస్తోంది. అయినా ముగ్గురాయి ఉన్న వారికి ఎంతో లాభాలు ఉన్నా వ్యాపా రాలు లేని వారు మాత్రం తీవ్రంగా నష్టపోతున్నారనే ఆరోపణలు లేక పోలేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి చిరు వ్యాపారులపై కరుణ చూపించి యథావిధిగా వ్యాపారాలు కొనసాగేలా కొంత వరకు రుణాలు మంజూ రు చేసి తిరిగి వ్యాపా రాలు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని పల్వరైజింగ్ యజమానులు కోరుతున్నారు.

## వనిపెంటలో గణిత దినోత్సవ వేడుకలు

**మైదుకూరు రూరల్,డిసెంబర్ 22,ప్రభాతవార్త**



విద్యార్థులు గణితం పట్ల అపోహలు వీడి ఆసక్తిని పెంచు కుంటే రానిస్తారని కడప జిల్లా మైదు కూరు మండలంలోని వని పెంట బాలికల స్కూల్ శోభారాణి, జిల్లా పరిషత్ పాఠశాల హెడ్మాస్టర్ యం.గురయ్య పేర్కొన్నారు. శుక్ర వారం జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాట్లా డుతూ జాతీ య గణిత దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజు సందర్భంగా జరుపుకుం టున్నామని పెర్కొన్నారు. గణితం సైన్స్ అండ్ టెక్నాలజీకి మూల స్తంభం అని మానవ నాగరికత యొక్క పురోగతిలో గణితం ప్రముఖ పాత్ర వహించిందని మనదైనందిన జీవితంలో ఒక భాగం అని మన ఆలోచన విధానాన్ని పెంపొం దిస్తుందని చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతుం దని అన్నారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు పి.సుధాకర్ బాబు, ఎస్.అనిల్ కుమార్, వి.రాము, యం.అబ్దుల్ జబ్బార్ పాల్గొన్నారు.

## బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన ఆర్టీసి ఉద్యోగులు

**మైదుకూరు డిసెంబరు 20,ప్రభాత వార్త**



రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర కమిటీ ఎండికి జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్య ల్ని డీటిపివోకు జోన్ వ్యాప్తంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్య ల్ని ఈడి దృష్టికి మెమోరాండం ద్వారా తెలియ జెసినను పరిష్కరించక కాలయాపన చెస్తూనం దున సమస్యల పరిష్కారం కోసం ఈనెల 12,13 వ తేదిలలో రెండు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా ఎర్రభ్యాడ్జీలు దరించి విధులు నిర్వర్తించారు,టీ విరామ సమ యంలో ధర్నా (గేట్ మీటింగ్) నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా శుక్రవారం రాష్ట్ర కమిటి ఇచ్చిన డిమాండ్ డే పిలుపు మేరకు ఉదయం నుంచి యన్‌యంయుఎ ఉద్యో గులు డిమాండ్ భ్యాడ్జీలు ధరించి విధులు నిర్వర్తిస్తూ నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో డిపో ప్రసిడెంట్ బి.ఎస్.రెడ్డి,డిపో సెక్రటరి జి.బి.సిద్దయ్య, రీజనల్ వర్కింగ్ ప్రసిడెంట్ ఎస్.భాస్కర్ రెడ్డి, గ్యారేజీ కార్యదర్శి వై.యస్. రాయుడు, సి.సి.యస్ డెలిగేట్ యన్.వి.నరసింహులు, డిపో చైర్మెన్ వీరన్న అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## చియ్యపాడులో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

**చాపాడు డిసెంబర్ 22, ప్రభాతవార్త**



మండలంలోని చియ్యపాడు గ్రామంలో 2వ రోజు బాబుష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటి ఇంటింటి ప్రచారంలో మైదుకూరు టీడీపీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా మేనిఫెస్టో లోని మహాశక్తి పథకంలో భాగంగా కుటుంబానికి సంవత్స రానికి మూడు ఉచిత సిలిండర్లతో పాటు, మహిళలకు జిల్లాలో ఆర్టీసిలో ఉచిత ప్రయానం, చవుదుకునే పిల్లలకు ఒక్కక్కరికి రూ.15వేలు, నిరుద్యోగ భృతి మూడు వేలు, మహిళలకు నెలకు 1500 తదితర పథకాలను వివరిం చారు. స్థానిక మూడు రోడ్ల కూడలి నందు తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు అన్నవరం సుధాకర్ రెడ్డి, గ్రామస్థాయి, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## ఏడు ద్వారాల ద్వారా వైకుంఠ దర్శనం

**ముద్దనూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి**



ముద్దనూరు పట్టణ పరిధి లోని ఎల్ఎం కాంపౌండ్ సమీపం లో వెలసిన అతి పురాతనమైన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సంధర్భంగా శని వారం ఉత్తర ద్వారా ఏడు ద్వారాలు ద్వారా వైకుంఠ దర్శణానికి ఏర్పా ట్లు చేసినట్లు ఆలయ సిబ్బంది తెలిపారు. ఉత్తర ద్వారం ద్వారా వైకుంఠ దర్శణం చేసుకొని స్వామి వారికి అనుగ్రహం పొందాలని మండల భక్తులకు ఆలయ సిబ్బంది కోరారు. శనివారం ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజ అలం కరణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు, భక్తులు అందరూ స్వామివారి ఆశీస్సులు పొందాలని కమిటీ వారు పేర్కొన్నారు.

## ఇసుక మాఫియాను అరికట్టలేరా

**ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



ప్రొద్దుటూరులో ఇసుక మాఫియా చెలరేగిపోతోందని ప్రొద్దు టూరు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మండిపడ్డారు. శుక్ర వారం ఆయన కార్యా లయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ సాక్ష్యాత్తు అధికారులపై దాడులు జరుగుతున్న ఉన్నతాధి కారులు పట్టించుకోవడం లేదని, అధికారుల మీద దాడులు జరుగుతున్న దాడు లను కట్టడి చేయలేని పరిస్థితి నెలకొంది. అన్నారు. మొన్నటి రోజు ఒక మహిళా సబ్‌ఇన్స్‌పెక్టర్‌పై దాడి మరల సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌పై దాడి నేడు అటవీశాఖ జీపును తగిలించిన పరిస్థితి చెలకొంది అన్నారు. పోలీస్ అధికారులకే భద్రతలు లేకుంటే సామాన్యల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. కార్యక్రమంలో మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ వద్దిబాలుడు, చౌడం బాలకొండయ్య, డేనియల్ పాల్గొన్నారు.

## చర్చి పునర్నిర్మాణానికి విరాళం

**ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త**



పురపాలక సంఘం నాలుగో వార్డు కౌన్సిలర్ వరి కూటి ఓబుల్ రెడ్డి 3లక్షల 60 వేల రూపాయలు సహకారం అదించడంతో జమ్మల మడుగు రోడ్డు మున్సిపల్ హైస్కూల్ పెట్రోల్ బంక్ పక్కన పునర్ నిర్మించిన సీఎస్ఐ చర్చిని శుక్రవారం శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చర్చి సంఘం పెద్దలు చర్చి పునర్నిర్మాణం కొరకు సహాయపడిన వరికూటి ఓబుల్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మహిళా నాయకురాల్లు చర్చి సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## రూ.కోట్లు విలువ చేసే భూములు కబ్జా

**ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 22, ప్రభాతవార్త**

ప్రొద్దుటూరులోని విలువైన ప్రభుత్వ భూములు, స్థలాలు కబ్జాదారుల వశం అవుతున్నాయి. కోట్లు విలువైన భూములలో యథేచ్ఛగా అక్రమ కట్టడాలు కడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజాపక్షం ప్రెసిడెంట్ పుత్తా లక్ష్మిరెడ్డి, ఉపాధ్యక్షులు అబ్దుల్‌రహీం, కార్యదర్శి మునిసుబ్బారెడ్డిలు పేర్కొ న్నా రు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న గ్రామ పొలంలో 33 సెంట్ల భూమిలోని ప్రభుత్వ ఆస్తిలో ఆక్రమణ దారులు భవంతులు నిర్మిస్తున్నా రెవెన్యూ అధికారులు, ఎలాంటి ఆక్షేపణలు చేయడం లేదని చోద్యం చూస్తూ ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు ముగిసిన తరువాత అధికా రులు ఒకరి నుంచి మరొకరికి నివేదికలు సమర్పించడంతో సరిపెడుతూ ప్రభుత్వ ఆస్తులకు ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. తక్షణమే కలెక్టరు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ప్రజాపక్షం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాణ్యమైన సరుకులకు మంచి కంటి సూపర్ మార్కెట్

### – టీడీపీ సీనియర్ నాయకులు హరిప్రసాద్

**కడప వైద్యవిభాగం, డిసెంబరు 22, ప్రభాతవార్త**



40 సంవత్సరాలుగా నెల్లూరు ప్రజలకు గూడూరు, మైదుకూరు బుచ్చిరెడ్డి పాలెం ప్రజలకు నాణ్య మైన నిత్యావసర సరుకులు అందిం చిన మంచి కంటి సూపర్ మార్కెట్ ఇప్పుడు మన కడపకు వచ్చిందని ప్రజలందరూ ఆదరించాలని టీడీపీ సీనియర్ నాయకులు హరిప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రకాష్ నగర్ బుద్ధ టౌన్‌షిప్ ఎదురుగా ఏర్పాటు చేసిన మంచి కంటి సూపర్ మార్కెట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరసమైన నాణ్య తా పరమైన పలు రకాల నిత్యావసర సరుకులు అందించిన సంస్థ మన కడపకు వచ్చిందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కొత్త కొత్త ఆఫర్లతో, డిస్కౌట్‌లతో ముందుకు వస్తోందని తెలిపారు. కడప జిల్లా లో ప్రాం చైజీ కోసం శ్యామ్‌కుమార్ ఫోన్ నంబర్లు 9985995995, 8297995995 సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో షాపు యజమానులు కుప్పాల నందిని, సాయి సురేంద్ర, వారి కుటుంబ సభ్యులు, మిత్రులు రవి శంకర్, దండు అనీల్ కుమార్, వెంకట శివసాయి, కార్తీక్ పాల్గొన్నారు.

## కాంక్రీట్ ఫెయిర్-2023లో కెఎస్ఆర్ఎం విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన

**కడప డిసెంబర్ 22, ప్రభాతవార్త**



జాతీయ స్థాయి సివిల్ ఇంజ నీరింగ్ ఫెస్ట్ "కాంక్రీట్ ఫెయిర్ - 2023'' ఈ నెల 11-12 వ తేదీల లో సివిల్ ఇంజనీరింగ్ విభాగం అర్. వి. కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (బెంగ ళూరు) అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్, ఆర్.వి.సీ.ఇ స్టూడెంట్స్ చాప్టర్, ఐసీఐ స్టూడెంట్స్ చాప్టర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఫెస్ట్ నిర్వహించారు. ఈ ఫెస్ట్‌లో వివిధ అంశాలలో ఐఐటి, పలు ఇంజ నీరిం గ్ కళాశాలల నుండి పాల్గొనగా తమ కళాశాల సివిల్ ఇజనీరింగ్ ద్వితీయ సంవ త్సరం విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి తెలిపారు. ఈఫెస్ట్ ద్వారా విద్యార్థులకు వర్తమాన సివిల్ ఇంజ నీర్ల పరిశ్రమ నిపుణులు, నూతన ఆవిష్కరణలు జ్ఞానాన్ని పంచుకోవడం కీలక పాత్ర పోషిస్తాయని, నిర్మాణ రంగంలో పురోగతిని మెరుగుపరుస్తుందని తెలియ జేసారు. ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులను కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్రఓబుల్ రెడ్డి (నాని), అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ పి ప్రేమ్‌కుమార్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎన్ అమరనాథ్ రెడ్డి, అభినదించారు. కార్యక్రమంలో మెంటార్ జీ. వెంకటేశ్వర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల కన్నీటి వరదలో వైకాపా ప్రభుత్వం కొట్టుకుపోతుంది

### డాక్టర్ ఎన్.తులసీరెడ్డి

**ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త**



అంగన్వాడీల డిమాండ్లు సమంజసమైనవని, సమ్మె మొదలు పెట్టి 10 రోజులు దాటిన జగన్ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోక పోవడం శోచనీయం అని మాజీ రాజ్యసభ సభ్యులు, ఏపీసీసీ మీడి యా చైర్మెన్ డాక్టర్ నర్రెడ్డి తులసీ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రొద్దుటూరులో అంగన్వాడీల దీక్షశిబిరాన్ని కాంగ్రెస్ నాయకులు సందర్శించి సంపూర్ణమద్దతు తెలిపారు. ఈ సంధర్భంగా తులసీరెడ్డి మాట్లాడుతూ బాల, బాలికల్లో, గర్భవతులకు, బాలింతలకు, పౌష్టికాహారం లోపం లేకుండా చేయాలన్న సంత్సంకల్పంలో 1975లో నాటి ప్రధాని ఇంది రమ్మ అంగన్వాడీలను ప్రవేశపెట్టారన్నారు. అంగన్వాడీల కార్యకర్తలు, సహాయ కులు ఒక తల్లిగా, ఒక టీచర్‌గా, ఒక నర్సుగా, ఒక డాక్టర్‌గా బహుముఖ పాత్ర లు పోషిస్తారన్నారు. కానీ వీరి గౌరవవేతనం చాలా తక్కువగా ఉన్నందున కుటుంబాలను పోషించలేక దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారన్నారు. తమక ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం నెలకు 26000 ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రాట్యూటీని ఇవ్వాలన్న వారి న్యాయసమ్మతమైన డిమాండ్‌లను జగన్ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకపోవడం శోజనీయం అన్నారు. పుండు మీది కారం చల్లినట్లు కొన్ని చోట్ల వాలంటీర్ల చేత, సచివాల యం సిబ్బంది చేత, వైకాపా నాయకులు చేత అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలకొట్టించడం దుర్మార్గం అన్నారు. వీరి డిమాండ్‌లను పరిష్కరించకపోతే అంగ న్వాడీల కన్నీటి వరదలో వైకాపా ప్రభుత్వం కొట్టుకుపోతుంది అని తులసీరెడ్డి హచ్చరించారు. రాబోవు ఎన్నికలలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే అంగన్వాడీల అన్ని డిమాండ్లను కాంగ్రేస్ నెరవేస్తుందని తులసీరెడ్డి హామీ ఇచ్చారు. ఈ దీక్ష శిబిరంలో కాంగ్రేస్ నాయకులు పీఎండీ నజీర్, పఠాన్, మహమ్మద్ రఫీ, జీలాని, బాషా, సుబ్రమణ్యం, అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీవో జాయింట్ సెక్రటరీ నాగార్జున

**ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త**



స్థానిక ఎన్జీవోహోంలో శుక్రవారం ఏపీ ఎన్జీవో అసోసి యేషన్ అధ్యక్షుడు కేజే రఘురామ్ రెడ్డి ఆధ్వర్యంలో జాయింట్ సెక్రట రీగా సచివాలయం ఉద్యోగుల నుండి కె.నాగార్జునని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రొద్దుటూరు తాలు కా మహిళా విభాగంలో రఘురామ్‌రెడ్డి ఉమెన్వింగ్ చైర్మెన్ ఆర్.జయమ్మ ఆధ్వర్యంలో కోచైర్మెన్‌గా ట్రెజరీడిపార్ట్‌మెంట్ నుండి ప్రమీళని, కోకన్వీనర్‌గా చాపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుండి మేరినాను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. వీరు అందరికి రఘురామ్‌రెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ ఉద్యోగులు అందరికి మంచిసేవలు అందించి అసోసియేషన్‌కు మంచిపేరు తేవాలని కోరారు. ఇందులో కార్యదర్శి రామసుబ్బయ్య, కోశాధికారి ప్రమీళ, ఉపాధ్యక్షులు మధు, శివ రామానుజం, జయంతి కుమారి, సంధ్యా, నాగరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రభంజనం రెడ్డి, జాయింట్ సెక్రటరీలు కమార్‌రాజా, సుబ్బారెడ్డి, రాజశేఖర్, సంధ్యారాణి, అశోక్‌కుమార్, స్టేట్ కౌన్సిలర్ రవికుమార్, ఉమెన్‌వింగ్స్ కన్వీనర్ సుజాత, సచివాలయంలో ఉద్యోగులు బ్రహ్మం, ప్రశాంత్‌నాయుడు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## గణితం ఆలోచన విధానాన్ని పెంపొందిస్తుంది

**మైదుకూరు డిసెంబర్ 22, ప్రభాతవార్త**



గణితం ఆలోచన విధా నాన్ని పెంపొందిస్తుందని, విధ్యా ర్థులు గణితం పట్ల అపోహాలు వీడి ఆసక్తిని పెంచుకుంటే ఎంతగానో రాణిస్తారణి పాఠశాల హెడ్మాస్టర్ ఎం.రమా దేవి పేర్కొ న్నారు. శుక్రవారం జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించు కొని ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ గురుమూర్తిరెడ్డి మాట్లాడుతూ జాతీయ గణిత దినోత్స వాన్ని దేశవ్యాప్తంగా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సంధర్భంగా జరుపుకుంటున్నామని, గణితంలో భారతదేశానికి సుదీర్ఘమైన ప్రస్థా నం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ మ్యాథ్స్ ఉపన్యా సకులు శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ రామానుజన్ గణితంలో చేసిన కృషి గురించి నేటి తరానికి అవగాహణ కల్పించడమే కాకుండా గణిత అధ్యయనా నికి ప్రోత్సహించాలని అన్నారు. అ ఈ సంధర్భంగా విధ్యార్థులకు గణిత ప్రదర్శణ, వ్యాసరచణ, క్విజ్ తదితర పోటీలను నిర్వహించి ఆప్‌కాస్ట్ తరపున బహుమతులను అందచేశారు.

# అంగన్వాడీ వేతనాలు 26వేలు అమలు చేయాలి

పోరుమామిళ్ల, డిసెంబరు 22 ప్రభాతవార్త :



అంగన్వాడీ వేతనాలు రూ.26వేలకు పెంచాలని కోరుతూ చేపట్టిన అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో చేపట్టిన సామూహిక దీక్షలు శుక్రవారం నాటికి 11వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సెక్రటరీ శ్రీనివాసులు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యర్తలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని అధికారంలోకి రాకముందు ఒక మాట, వచ్చిన తర్వాత మాట్లాడుతూ ముఖ్యమంత్రి రెండు నాల్కల ధోరణితో వ్యవహరిస్తున్నారని, కరోనా సమయంలోను ప్రాణాలకు తెగించి సేవలందించిన అంగన్వాడీలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ప్రస్తుత అంగన్వాడీల కార్యకర్తలకు న్యాయం చేయకపోతే ఉద్యమాన్ని ఆపేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటి సభ్యురాలు విజయమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ నాయకులు వీరయ్య, కలసపాడు సెక్టార్ , అంగన్వాడీ కార్యకర్తలు , ప్రాజెక్టు లీడర్ మేరమ్మ, వినోదాదేవి, రమాదేవి, విజయమ్మ పాల్గొన్నారు.

# ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

బద్వేలు, డిసెంబర్22 ప్రభాతవార్త :



బద్వేలు నారాయణ ఒలంపియాడ్ పాఠశాల నందు ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ జయంతి వేడుకలను గణిత దినోత్సవం గా నిర్వహించారు. పాఠశాల ఏజీఎం నజీర్ అహ్మద్, ప్రిన్సిపల్ కిశోర్‌తోపాటు ఉపాధ్యాయులు రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏజీఎం నజీర్ అహ్మద్ మాట్లాడుతూ 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేథావులలో రామానుజన్ ఒకరని వారి అడుగు జాడలలో విద్యార్థులు అనుసరించి గొప్ప ప్రయోజకులు కావాలన్నారు. ప్రిన్సిపల్ కిశోర్ మాట్లాడుతూ రామానుజన్ చిన్నతనంలోనే గణిత శాస్త్రంలో అనుబంధం ఏర్పరుచుకుని సొంతంగా సిద్ధాంతాలు రూపొందించేవారని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు గణిత శాస్త్రానికి సంబంధించి అనేకనమూనా ప్రాజెక్టులను తయారు చేసి పాఠశాల మైదానంలో సందర్శనార్థం పెట్టారు. విద్యార్థులను తల్లిదం డ్రులు, ఉపాధ్యాయు లు అభినందించారు.

# రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

దువ్వూరు, డిసెంబరు 22, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఎదమడక వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చెన్నూరు మండలం కొండపేటకు చెందిన చిన్న లాల్‌మియా(75) అనే వృద్ధుడు మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. కొండపేటకు చెందిన లాల్‌మియా తన కుమారుడుతో కలిసి మోటారు బైకులో నంద్యాల జిల్లాలోని పెద్దఒంగలి దర్గాకు వెళ్లి దర్శించుకొని తిరిగి వస్తుండగా టంగుటూరుకు చెందిన వెంకట సుబ్బన్న మోటారు బైకు ఢీకొంది. దీంతో చిన్న లాల్‌మి యాకు గాయాలు కావడంతో 108 వాహనంలో ప్రొద్దు టూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. వెంకట సుబ్బన్నకు స్వల్ప గాయాలయ్యాయి. సంఘటనా స్థలాన్ని ఎస్సై శ్రీనివాసులు పరిశీలించి ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సంబేపల్లె హైస్కూల్లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

సంబేపల్లె, డిసెంబరు 22, ప్రభాతవార్త:



గణిత మేధావి రామానుజన్ జయంతి సందర్భంగా సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గణిత ఉపాధ్యాయులు రెడ్డెయ్యరెడ్డి, విజయ సారథిరెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఉదయం ప్రార్థన సమయంలో రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. గణిత శాస్త్ర ప్రతిజ్ఞను చేశారు. అనంతరం పాఠశాలలో వివిధ గణిత నమూనాలు, ఫార్ములాలకు సంబంధించి విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల ప్రాజెక్టులు, గణిత నమూనాలతో కూడిన రంగవల్లులు పలువురిని ఆకర్షించాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ గణితం పట్ల విద్యార్థులలో ఉన్న భయాన్ని పోగొట్టడానికి గణిత నమూనాలతో కూడిన ప్రదర్శనలు దోహదపడతా యన్నారు. గణిత నమూనాల ప్రదర్శనలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మె కొనసాగిస్తాం

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 22, ప్రభాతవార్త:

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సమ్మె కొనసాగిస్తామని లక్కిరెడ్డిపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి ఓబులమ్మ, ప్రభావతి పేర్కొన్నారు. శుక్రవారం సమ్మె 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలు కుటుంబాలను వదిలి ప్రతి రోజూ సమ్మెలో పాల్గొన్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఏది ఏమైనా అంగన్‌వాడీ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాహనంతో సహా 16 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

పీలేరు, డిసెంబరు 22 ప్రభాతవార్తః



కారుతో సహా 16 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు తిరుపతి డివిజినల్ పీలేరు అటవీశాఖ నిఘా విభాగం డీఎఫ్ఓ శివకుమార్ తెలిపారు. ముందస్తు అందిన రహస్య సమాచారం మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్ బందం పట్టణంలోని యల్లమంద క్రాస్ సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి వాహనాలను తనిఖీచేస్తుండగా మారుతి స్విఫ్ట్ డిజైర్ వాహనం రావడం గమనించి ఆపేందుకు ప్రయత్నించగా వాహన డ్రైవరు యూనిఫాంలో ఉన్న మా బందాన్ని గుర్తించి తన వాహనాన్ని ఆపకుండా వేగంగా ముందుకు వెళ్లిపోయాడు. అప్రమత్తమైన తమ బందం వెంటనే ఆవాహనాన్ని వెంబడించగా సదరు వాహనాన్ని కొంత దూరం వెళ్లాక ఆపి అందులోని వారు బయటకు దూకి చీకట్లో పారిపోయారన్నారు. సదరు వాహనం తనిఖీచేయగా అందులో 565 కేజీల బరువుల గల 16 ఎర్రచందనం దుంగలను గుర్తించి స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈదాడుల్లో ఎఫ్ఎస్ఓ వెంకటేశ్వర్లు, ఎఫ్‌బీఓలు రమణమూర్తి, కోదండన్, చంద్రబాబు, ప్రసాద్‌కుమార్, సిబ్బంది మునస్వామి, బార్గవ్, ధర్మచందు పాల్గొన్నారు.

# హార్సిలీహిల్స్‌లో శ్రీవారి పాదాలు శుభ సంకల్పం

## – ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి



బి.కొత్తకోట, డిసెంబరు 22, ప్రభాతవార్త:

ప్రముఖ పర్యాటక కేంద్రంగా నిలిచిన హార్సిలీహిల్స్‌లో కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి పాదాలు ఏర్పాటు చేయడం శుభ సంకల్పమని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి కొనియాడారు. శుక్రవారం హార్సిలీహిల్స్ ఆర్డీఓ మురళీ, ఎక్స్ సొసైటీ ఛైర్మన్ రాజారెడ్డి ఆధ్వర్యంలో శ్రీవారి పాదాలు ఏర్పాటు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్రంలోనే పర్యాటక ప్రాంతంగా హార్సిలీహిల్స్ నిలవడం తంబళ్లపల్లె నియోజకవర్గానికే ఆదర్శమన్నారు. హార్సిలీహిల్స్‌లో పర్యాటక రంగంతో పాటు శ్రీవారి పాదాలు ఏర్పాటు భక్తులతో పాటు పర్యాటకులకు ఆధ్యాత్మికంగా నిలిచి చారిత్రాత్మకం కాగలదన్నారు. ఈ బృహత్ కార్యక్రమాన్ని ప్రారంభించే అవకాశం నాకు దక్కడం పూర్వజన్మ సుకృతంగా చెప్పుకొచ్చారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో పర్యాటకంగా హార్సిలీహిల్స్‌తో పాటు తంబళ్లపల్లె మల్లయ్యకొండ అభివృద్ధి చేసే భాగ్యం నాకు దక్కడం జన్మ జన్మలకు ఆ మహా శివునికి రుణపడి ఉంటానన్నారు. హార్సిలీహిల్స్ మూడో మలుపు వద్ద స్వామి వారి పాదాలు ఏర్పాటు కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. హార్సిలీహిల్స్ సముద్ర మట్టానికి ఎత్తు 4312 ఉండగా శ్రీవేంకటేశ్వర స్వామి కొలువైన తిరుమల శిఖరాలు మట్టానికి హార్సిలీహిల్స్ 3600 అడుగులు. మూడో మలుపు వద్ద శ్రీవారి పాదాలు ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా హార్సిలీహిల్స్ ప్రసిద్ధి చెంది వేలాది మంది పర్యాటకులతో పాటు రాష్ట్రానికి ప్రముఖ ఆదాయ వనరుగా నిలవడం విశేషం. గతంలో పర్యాటక కేంద్రంగానే నిలిచిన హార్సిలీహిల్స్ నేడు ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందడానికి ఇక్కడ ఏర్పాటు చేసిన శ్రీవారి పాదాలకు భవిష్యత్తులో పర్యాటకులతో పాటు భక్తుల నుంచి ఆధ్యాత్మిక శోభ విరాజిల్లుతుందనడంలో సందేహం లేదు. ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేటు రంగానికి చెంఇన సభలు, సమావేశాలు పలు రకాల కార్యక్రమాలకు నెలవుగా మారింది. హార్సిలీహిల్స్‌లో గతంలో ఆధ్యాత్మికంగా ఏనుగు మల్లమ్మ ఆలయం ఉండగా నేడు దీనికి తోడు శ్రీవారి పాదాలు ఏర్పాటు భవిష్యత్తులో ఆధ్యాత్మిక సేవా రంగానికి పెద్దపీట వేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మురళీ, మాజీ సొసైటీ ఛైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, ఏనుగు మల్లమ్మ గుడి ఛైర్మన్ మదన్‌మోహన్‌రెడ్డి, తహసీల్దార్ రఫీక్ అహ్మద్, ఎంపీడీవో శంకరయ్య, ఫారెస్ట్ రేంజర్ మదన్‌మోహన్‌రెడ్డి, విజయకుమార్‌రెడ్డి, బి.కొత్తకోట మండల రెవెన్యూ హార్సిలీహిల్స్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం ఆశయాలు నెరవేర్చాలి

వేంపల్లె, డిసెంబర్ 22, ప్రభాతవార్త ః



ప్రతి విద్యార్థి బాగా చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని, ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలను నెరవేర్చాలని వేంపల్లె మండల జేసీఎస్ కన్వీనరు, సర్పంచి ఆర్.శ్రీనివాసులు అన్నారు. సీఎం వైఎస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. వేంపల్లె జడ్పీ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలు, పాములూరు గ్రామ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 400మంది పేద విద్యార్థులకు ఆయన సొంత డబ్బులతో స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికే ఆదర్శంగా విద్య, వైద్యం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధకనపరుస్తున్నారన్నారు. ప్రతి పేదవాడి కళ్లల్లో ఆనందం చూడటమే సీఎం జగన్ ఆశయ లక్ష్యమని, ఆయన ఆశయ లక్ష్యాలను సాధించేందుకు ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు. అంతేకాకుండా తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శివమునెమ్మ, ఇన్‌ఛార్జి హెచ్ఎం చెరుకూరు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# హామీలను వెంటనే అమలు చేయాలి

మైదుకూరు, డిసెంబరు 22, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పీసీసీ రాష్ట్ర మీడియా చైర్మెన్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మైదుకూరు ఎంపిడివో కార్యాలయం సమీపంలో సమ్మెచేస్తున్న అంగన్వాడీలకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11రోజులుగా అంగన్వాడీలు సమ్మెచేస్తూంటె సిఎం జగన్మోహన్ రెడ్డి స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. లక్ష పదివేల మంది మహిళలు రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలో ఉన్నారని పేర్కొన్నారు, శాంతియుతంగా సమ్మెను విరవింపచేయాలని ప్రభుత్వాన్ని చూచించారు, అంగన్వాడీ వ్యవస్థ కాంగ్రెస్ పార్టీ మానస పుత్రిక అని అన్నారు, తెలంగానలో మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా మార్చారని గుర్తుచేశారు, వచ్చె ఎన్నికల్లో ఏపిలో అందరి సహకారంతో కాంగ్రెస్ అధికారంలోకి వస్తె వారం రోజులపల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు, సిఎం స్పందించకపోతె ఓటు అనే ఆయుధంతో అంగన్వాడీలు తమ సత్తా చూపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు, షేక్ మహమ్మద్ రఫీఖ్, ఆమన్, శివరాం, పొట్టిపాటి చంద్రశేఖర్‌రెడ్డి, సుబ్బరాయుడు, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

ప్రొద్దుటూరు డిసెంబర్ 22, ప్రభాతవార్త:



ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అని ప్రొద్దుటూరు టీడీపీ ఇంచార్జ్ జివి ప్రవీణ్‌కుమార్ రెడ్డి సతీమణి మౌనికారెడ్డి, సోదరి హరితా రెడ్డిలు తెలిపారు. శుక్రవారం ప్రొద్దుటూరు ద్వారకానగర్ కాలనీలో నిర్వహించిన బాబు ష్యూరిటి భవిశ్యతుకు గ్యారెంటీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ముందస్తు మేనిఫెస్టోలోని పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ద్వారాకనగర్ శ్రీనివాసులరెడ్డి, కిట్టు, చాగంటి సుబ్బారెడ్డి, ద్వారాకానాధ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, పెద్దన్న, రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి తాతిశ్రీనివాసులు యాదవ్, పర్లపాటు చంద్ర, భగత్‌సింగ్ కాలనీ పట్నం మాబాష, గోపవరం గద్దుటూరి గౌస్‌మొహీద్దీన్, పెన్నానగర్ మజీద్, ఉమర్, హోటల్ మధు, కొత్తపేట నరసింహారెడ్డి, ఓబులేస్, చౌటపల్లి శివ, నరసింహులు మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# రాజు హైస్కూల్లో విద్యార్థులకు బహుమతుల ప్రధానం

రాజంపేట అర్బన్, డిసెంబరు 22 ప్రభాతవార్త



గణిత పితామహుడు శ్రీనివాసరామానుజన్‌ను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని రాజు విద్యా సంస్థల సెంట్రల్ సిఇఒ రాధా, రాజంపేట హైస్కూల్ ఇఒ రఘురాంరాజు, ప్రధానోపాధ్యాయులు మోహన్‌రెడ్డిలు పేర్కొన్నారు. గణిత దినోత్సవం సందర్భంగా వివిధ ప్రదర్శనలను అద్భుతంగా ఆవిష్కరించి ప్రతిభ చూపిన విద్యార్థులకు శుక్రవారం బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే వ్యాసరచన పోటీలో ప్రతిభ చూపిన విద్యార్థులకు కూడా జ్ఞాపికలను ప్రధానం చేశారు. అత్యుత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థుల కు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో రాజు హైస్కూల్ అకడిమిక్ ఇన్‌ఛార్జి శేషారెడ్డి, గణిత ఉపాధ్యాయులు బాల గంగాధర్, జయప్రకాష్, శిరీషా, వెంకటేష్, లక్ష్మీ తదితరులు పాల్గొని గణితం సబ్జెక్టు బాగా అర్థం చేసుకునేందుకు మెళుకువలు

# సంక్షేమ పధకాల అమలు జగన్‌తోనే సాధ్యం

ప్రొద్దుటూరు డిసెంబర్ 22, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 29వ వార్డు 31వ సచివాలయం పరిధిలో శుక్రవారం నిర్వహించిన వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టిబాబు, మహిళా అధ్యక్షురాలు కోనేటి సునందలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా రాష్ట్రంలో సంక్షేమ పధకాలు తిరిగి అమలు కావాలంటే మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని వారు పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీనవర్గాల ఆర్థిక అభివృద్ధికై, మహిళల ఖాతాలలో నేరుగా సంక్షేమ పధకాల ద్వారా నగదు జమ చేశారన్నారు. డ్వాక్రా మహిళల రుణాల మాఫీ, విద్యావిధానంలో సమూలమైన మార్పులు ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేదలకు ఆరోగ్యభద్రత కల్పించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదేనని పేర్కొన్నారు. సంక్షేమ పధకాలు అన్నింటిని అమలుచేయాలంటే తిరిగి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని, ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పాతకోట వంశీధర్‌రెడ్డి, కమాల్‌బాష, కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్, వార్డు ఇంచార్జ్‌లు, మున్సిపల్ అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రారంభమైన శ్రీ దశావతార వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు

చిన్నమండెం, డిసెంబర్ 22(ప్రభాతవార్త):



మండలంలోని చాకిబండ గ్రామంలో వెలసియున్న శ్రీ దశావతార వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామి వారికి శుక్రవారం ప్రాతఃకాల పూజ, అభిషేకములు, జపము దీక్షా మరియు గణపతి కళన్యాస హోమములు, మహాస్నపనము, ధాన్యాధివాసము, నేత్రోన్మిలనము, నైవేద్యము, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగము, ఆశీర్వచనము, దీక్షా హోమము, ఆశీర్వచనములతో పాటు రెడ్డివారిపల్లె కోలాట బృందంచే కోలాట భజనలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. నేడు శ్రీ దశవతార వేంకటేశ్వరస్వామి కళ్యాణము అంగరంగ వైభవంగా జరుగును. అదే విధంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగును. ఈ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# యువగళంకు అశేష జనవాహినితో విజయవంతం

## రవేష్ కుమార్ రెడ్డి

రాయచోటి, డిసెంబర్22, ప్రభాత వార్త :



నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు అశేష జన వాహినితో విజయవంతం కావడం వైసిపిలో వణుకు ప్రారంభం అయిందని వచ్చే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి రావడం ఖాయమని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రమేష్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విలేఖర్లతో మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర విజయవంతం కావడం జగన్ రెడ్డి వెన్నులో వణుకు మొదలైందని అన్నారు. యువగళం ముగింపు సభకు వైసిపి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు పెట్టినా అభిమానులు, కార్యకర్తలు ప్రభంజనంలా తరలిరావడంతో వైసిపికి నిద్ర లేకుండా చేస్తుందన్నారు. సభలో టిడిపి నాయకుడు చంద్రబాబు, జనసేన నాయకుడు పవన్ కళ్యాన్ స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారన్నారు. రాష్ట్రంలో అవినీతి అరాయచాలు తిప్పికొట్టే సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంమలో రాయచోటి పట్టణ అధ్యక్షుడు బోనమాల ఖాదర్ వల్లీ, సంబేపల్లె మాజీ జెడ్పీటీసీ మల్లు నర్సా రెడ్డి. పెమ్మాడపల్లె సర్పంచ్ పల్లపు వాసు, ఎం వెంకట్రామ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# భావితరాలకు ఆదర్శం శ్రీనివాస రామానుజన్

రాయచోటి, డిసెంబర్22, ప్రభాత వార్త :



భావితరాల విద్యార్థులకు ఆదర్శం శ్రీనివాస రామానుజం అని శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి కొనియాడారు. రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడులను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి వేడుకలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గణిత మేధావి రామానుజన్ 1887వ సంవత్సరంలో తమిళనాడులోని ఈరోడ్‌లో తమిళ బ్రాహ్మణ అయ్యంగార్ కుటుంబంలో జన్మించారన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా ప్రతి ఏటా డిసెంబర్ 22ను జాతీయ గణిత దినోత్సరంగా ప్రకటించారని తెలిపారు. కార్యక్రమంమలో యన్ నాగేంద్ర, వివిధ విభాగాల అధిపతులు విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా నారాయణ పాఠశాల లో కూడా ఆయన జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. సమావేశంలో ప్రిన్సిపాల్ నందిని, ఏటియం శంకర్ రెడ్డి ఏవో నరశింహులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆడుతాం ఆంధ్రా కార్యక్రమానికి పక్కా రిజిస్ట్రేషన్ జరగాలి

## జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

రాజంపేట అర్బన్, డిసెంబరు 22 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్న 'ఆడుదాం ఆంధ్ర' క్రీడోత్సవాలను రాజంపేట మండల వ్యాప్తంగా విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాజంపేట ఎంపిడిఒ కార్యాలయంలో ఈనెల 26 నుంచి జిల్లావ్యాప్తంగా చేపట్టిన 'ఆడుదాం ఆంధ్ర' క్రీడోత్సవాల నిర్వహణపై రాజంపేట మండల పంచాయతి కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ 15 ఏళ్లు పైబడిన అన్ని వయస్సులవారిని క్రీడల్లో భాగస్వామ్యం చేసే దిశగా ప్రభుత్వం క్రీడలను నిర్వహిస్తోంది. అందుకోసం గ్రామీణస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు వివిధ దశల్లో క్రీడా పోటీలను నిర్వహిస్తోందన్నారు. అందులో భాగంగా పురుషులు, మహిళల కోసం క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ 5 విభాగాల్లో వేర్వేరుగా గ్రామ సచివాలయ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా సచివాలయ వారీగా ఆయా క్రీడాంశాల్లో నమోదు అయిన రిజిస్ట్రేషన్ సంఖ్య క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్‌లలో ఒక్కొక్క దానిలో ఏర్పాటు చేసిన టీముల సంఖ్య తదితరాలను ఆన్‌లైన్‌లో జెసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి సచివాలయం పరిధిలో ఐదు క్రీడాంశాలలో రెండు టీములను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, మైదానాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. క్రీడల్లో మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనేలా కృషి చేయాలన్నారు. అనంతరం వివిధ అంశాల్లో పంచాయతి కార్యదర్శులకు ఎంపిడిఒకు తగ సూచనలు జారీ చేశారు. ఆడుదాం – ఆంధ్రా క్రీడల పోటీలను ఎలాంటి చిన్నపొరపాట్లు జరగకుండా స్థానిక సర్పంచులు, ప్రజా ప్రతినిధులతో అధికారులు సమన్వయం చేసుకుని సమిష్టిగా విజయవంతం చేయాలని జెసి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఫణిరాజకుమారి, తహశిల్దారు సుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి, సచివాలయ, పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విలేజ్ మార్ట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుధ

బద్వేలు, డిసెంబరు 22 ప్రభాతవార్త :



పట్టణంలోని సిద్దవటం రోడ్డులో ఏర్పాటు చేసిన ప్రకృతి విలేజ్ మార్ట్‌ను ఎమ్మెల్యే డాక్టర్ సుధ ప్రారంభించారు. ఈ విలేజ్ మార్ట్ ద్వారా వినియోగదారులకు తక్కువ ధరలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. విలేజ్ మార్ట్ నిర్వాహకులు వెంకట సుధ, ధనలక్ష్మిలు సేకరించిన నిత్యాసరసరుకులను మద్యలో దళారి వ్యవస్థ లేకుండా నేరుగా వినియోగదారునికి మార్కెట్‌కన్నా తక్కువ రేటుకు విక్రయాలు జరుపుతారన్నారు. మహిళలు ముందుకు వచ్చి స్వయం ఉపాధి పై శ్రద్ధ చూపడం చాలా గర్వంగా ఉందని వెంకటసుధ, ధనలక్ష్మి లను ఎమ్మెల్యే అభినందించారు. అడా చైర్మన్ గురుమోహన్ మాట్లాడుతూ ఒక్క గ్రూపు గా ఉన్న సభ్యులు స్వయం ఉపాధి పట్ల శ్రద్ధ చూపి తమ కాళ్ల పై నిలబడాలనే ఉద్దేశ్యంతో తక్కువ ధరకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసేందుకు ప్రకృతి విలేజ్ మార్ట్ ప్రారంభించడం అభినందనీయమన్నారు. దీనివలన వినియోగదారులకు లాభం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సుందరరామిరెడ్డి, మండల నాయకులు పోలిరెడ్డి, 34వ వార్డు కౌన్సిలర్ చక్రపాని ఉమ, వార్డు ఇన్‌చార్జి అనిల్‌కుమార్, 35వ వార్డు ఇన్‌చార్జి బిజ్జం రమణయ్య, రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంతోనే అభివృద్ధి సాధ్యం

## యువనేత రితేష్ రెడ్డి

బద్వేలు, డిసెంబరు 22 ప్రభాతవార్త :



బద్వేలు టీడీపీ యువనేత రితేష్‌కుమార్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర శుక్రవారం నియోజకవర్గంలోని అట్లూరు మండలంలోకి ప్రవేశించింది. ఈ పాదయాత్రలో భాగంగా ఆయన కొండూరు, రెడ్డిపల్లి, అట్లూరు క్రాస్, అట్లూరు, ఆకుతోటపల్లి , అగ్రహారం , చౌటపల్లి , దుత్తాయపల్లి, కుంభగిరిరోడ్డు, వేమలూరు గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ గ్రామ గ్రామాన సమస్యలు ఉట్టి పడుతున్నాయని, మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాటి పరిష్కారానికి తాను ప్రత్యేకంగా కషిచేయడంతో పాటు నియోజకవర్గఅభివృద్ధికి పాటుపడతానన్నారు. వైసీపీ నాయకులు భూ దందాలు, దౌర్జాన్యా ఆక్రమణలపై పెట్టిన శ్రద్ద అభివృద్ధి చేయడంలో లేకపోవడం విడ్డూరమన్నారు. వైసీపీ హయాంలో ఒక్క నియోజకవర్గమే కాదు రాష్ట్రం అభివద్ధిలో వెనక్కు వెళ్లిందన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో బాబుష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను మహిళలకు పంచిపెట్టారు. మహిళలు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో బద్వేలు, అట్లూరు నాయకులు పాల్గొన్నారు.

# హజరత్ ఖాదర్‌వలీ దర్గాలో ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు

నందలూరు, డిసెంబరు 22 ప్రభాతవార్త



నందలూరు మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతి పరిధిలో గల అరవపల్లె రైల్వేకాలనిలో ఉన్న శ్రీ హజరత్ ఖాదర్‌వల్లి దర్గా 132వ ఉరుసు మహోత్సవ సందర్భంగా రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జునరెడ్డి శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ముస్లింలు కలిసి జరుపుకునే ఈ ఉరుసు మహోత్సవానికి రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఆ హజరత్ ఖాదర్‌వల్లి బాబా ఆశీర్వాదాలు ప్రతిఒక్కరికి ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఎంతో ఘనంగా దర్గా అధ్యక్షులు కమాల్‌బాషా, ఉపాధ్యక్షులు షమివుల్లాఖాన్ ఆధ్వర్యంలో ఈ ఉరుసు నిర్వహించడం కులమతాలకు ప్రత్యేకంగా నిలిచిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్‌అమీర్, మండల కోఆప్షన్ సభ్యులు కరిముల్లాఖాన్, వైఎస్ఆర్‌సిపి మండల అధ్యక్షులు అన్నం నాగేంద్ర, నాగిరెడ్డిపల్లె సర్పంచ్ జంబు సూర్యనారాయణ, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ కమీషన్ చైర్మెన్‌కు నిరసన సెగ

మైదుకూరు ప్రభాతవార్త :

రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మెన్ చిత్తా విజయప్రతాప్ రెడ్డిని మైదుకూరు రాయల్ కూడలిలో అంగన్వాడీ కార్యకర్తలు అడ్డుకోని నిరసన తెలియజెశారు, తమ సమస్యల పరిష్కారానికి వెంటనె చొరవ చూపాలని డిమాండ్ చెశారు. అనంతరం ఆయన కారు దిగి అంగన్వాడీ కార్యకర్తలు నాకుటుంబసభ్యులని వారి సమస్యలు పరిష్కరించె విధంగా ప్రభుత్వంతో మాట్లాడతానని తెలిపారు, నిత్యవసర వస్తూవులు దరలు పేరిగిన కారణంగా వాటిని ధృష్టిలో పెట్టుకోని మీకు న్యాయం చెస్తానని అంగన్వాడీలకు తెలిపారు, సిపియం, సిపిఐ వాళ్లు మాట్లాడుతుండగా నేను సంఘాల వారితో మాట్లాడనని చెప్పారు.

# మహిళా సంక్షేమాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

వేంపల్లె, డిసెంబర్ 22, ప్రభాతవార్త ః



మహిళల సంక్షేమాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని వేంపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో సునీత అన్నారు. శుక్రవారం మండల వ్యాప్తంగా వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం చిన్నారులకు, బాలింతలు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించేందుకు కృషి చేస్తోందన్నారు. వీటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సూపర్‌వైజరు బి.నాగరత్న, మహిళా పోలీసులు వసంతదేవి, లక్ష్మీదేవి, వెల్ఫేర్ అసిస్టెంట్ స్వర్ణలత, ఏఎన్ఎం విజయకుమారి, స్వయం సహాయ సంఘ సభ్యులు పద్మావతి, గౌరి, శివమ్మ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మామిడి పూత, పిందె దశలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలపై రైతులకు శిక్షణ

రామాపురం, డిసెంబరు 22, ప్రభాతవార్త:

మండలంలోని సుద్దమల్ల, నల్లగుట్టపల్లి గ్రామాలలో ఉద్యానశాఖాధికారిని టి.నాగమని ఆధ్వర్యంలో శుక్రవారం మామిడి, పూత పిందే దశలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూత త్వరగా ఒకే సారి రావడానికి ఆడపూల శాతం పెరగడానికి 13-0-45 (మల్టీ కె) 10 గ్రా. లీటరు నీటికి మరియు మ్యాంగో స్పెషల్ 5 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. మామిడిలో పూమొగ్గ దశలో తేనె మంచు పురుగు, మసి తెగులు, పక్షి కన్ను తెగులు, బూడిద తెలుగు ఆశించే అవకాశం ఉందని వీటి నివారణకు మోనోక్రోటోపాస్ 1.6 మి.లీ ఒక లీటరు నీటికి మరియు మ్యాంకోజెబ్ 2 గ్రా. లీటరు నీటికి పిచికారి చేయాలని రైతులకు తెలిపారు. మామిడిలో నల్ల పూత దశ అనగా పిందె బఠాణి గింజ సైజులో ఉన్నప్పుడు ఆశించే తేనె మంచు పురుగు, తామర పురుగు, బూడిద రాలడం నివారణకు బ్రప్రోఇజిన్+ఎసిఫెట్ 1 గ్రా లీటరు నీటికి మరియు సాఫ్ 2 గ్రా లీటరు నీటికి మరియు స్లానోఫిక్స్ 0.25 మి.లీ లీటరు నీటికి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. మామిడి పిందెలు గోలి కాయ నుంచి నిమ్మకాయ సైజు ఉన్నప్పుడు 10 సంవత్సరాలు పైబడిన చెట్లకు 2వ సారి ఎరువులు అనగా యూరియా 1 కేజీ, పొటాష్ 750 గ్రా చెట్లకు చొప్పున భూమిలో వేసి ఫిబ్రవరి, మార్చి నెలల్లో నీటి తడులను 15 రోజులకొకసారి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమానికి రైతు భరోసా కేంద్ర సహాయకులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, లక్ష్మీదేవి, రైతులు పాల్గొన్నారు.